
# ఎండిన చెట్టును తొలగించరూ



2 లో

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 2 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 10





# కుండపోత



- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎడ తెరిపి లేని వర్షాలు
- వరద ప్రవాహంలో కొట్టుకపోయిన కారు తండ్రి, కూతురు గల్లంతు
- కూతురు మృత దేహం లభ్యం
- ఇంటికన్నె-కేసముద్రం మధ్య ధ్వంసమైన రైల్వే ట్రాక్
- సికింద్రాబాద్ -విజయవాడ మార్గంలో ఎక్కడి కక్కడ నిలిచిపోయిన రైళ్లు
- వరద నీటిలో చిక్కుకున్న ఆర్టిసి బస్సు
- ప్రయాణికులను క్షేమంగా వెనక్కి తీసుకవచ్చిన యంత్రాంగం
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- కాళేశ్వరం గోదావరి వద్ద ప్రమాద హెచ్చరికలు జారి







సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 01.... ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షం దంచికొట్టింది. శుక్రవారం అర్ధరాత్రి ప్రారంభమైన వర్షం విరామం లేకుండా కురిస్తున్న వర్షం శనివారం భారీ వర్షంగా మారడంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ములుగు, మహబూబాబాద్ , వరంగల్ జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. శనివారం రాత్రి ఆర్టిసి బస్సు నీటిలో చిక్కుకు పోయింది. వరద నీటి మధ్యనే ప్రయాణికులు కాలం గడిపారు. పోలీసులు రెవెన్యూ యంత్రాంగం చొరవతో సురక్షితంగా ప్రాణాల నుంచి బయటపడ్డారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి నెక్కొండలో పర్యటించిసంఘటన స్థలాన్ని సందర్శించి స్వయంగా సహాయక చర్యలు ముందుండి నడిపించారు.

**గల్లంతైన తండ్రి, కూతురు....** వరదల్లో ఖమ్మం జిల్లాకు చెందిన తండ్రి , కూతురు నూనావత్ మోతిలాల్, నూనావత్ అశ్విని వరద ప్రవాహంలో గల్లంతు అయ్యారు. మహబూబాబాద్ జిల్లా మరిపేడ మండలం పురుషోత్తామా యగూడెం వద్ద ఆకేరు వాగు బ్రిడ్జి వద్ద అదుపు తప్పి కారు నీటిలోకి

మిగతా 2లో..

## బెల్ట్ షాపులలో జోరుగా కల్తీ మద్యం విక్రయాలు

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నిర్వాహకులు

పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్న వైనం

బడి ,గుడి అనే తేడా లేకుండా విచ్చలివిడిగా విక్రయాలు

మద్యం మత్తులో యువత

ఎక్సైజ్ తీరుపై మండిపడుతున్న మహిళలు

బెల్ట్ షాపులను తొలగిస్తామని ఇచ్చిన హామీని మర్చిపోయిన కాంగ్రెస్

5 లో



## ప్రకృతి విపత్తులో ప్రజలు స్వీయ రక్షణ పాటించాలి

మంత్రి దనసరి సీతక్క

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రతి మండలానికి ఐదుగురు అధికారులతో ఫ్లడ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూం ఏర్పాటు

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సీతక్క ఆదేశం



ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్): భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాలలో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు ఎత్తైన ప్రదేశాలకు

మిగతా 5లో..

# కుండపోత

**భూపాలపల్లి ఓపెన్ కాస్ట్ గనుల్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి**

**లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యేలు**

**భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**

**డిప్యూటి సీఎం, మంత్రి పొంగులేటి**

**సీఎస్ కలెక్టర్లు, సిపిలు, ఎస్పీలతో సమీక్ష**

**నేడు విద్యా సంస్థలకు సెలవు**



మొదటి పేజీ తరువాయి..

కొట్టుకుపోయింది. అయితే తమ కారు వాగులోకి కొట్టుకపోయిందని తమను రక్షించాలంటూ వారు బంధువులకు ఫోన్ చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపట్టారు. కాగా ఆదివారం మ ధ్యాహ్నం నూనావత్ అశ్విని మృత దేహం లభ్యమైంది. బ్రిడ్జికి కొద్ది దూరంలో జామాయిల్ చెట్ల మధ్య మృత దేహం చిక్కుకుంది. ఇక తండ్రి నూనావత్ మోతిలాల్ ఆచూకి కొసం పోలీసులు , రెస్క్యూ టీం సిబ్బంది గాలింపు చేపడుతున్నారు. వాగులో తండ్రీ కూతరు గల్లంతవడం , కూతురు విగతజీవిగా లభ్యమవడంతో విషాదం అలుముకున్నది.

**ధ్వంసమైన రైల్వే ట్రాక్...**

కేసముద్రం మండలంలో రైల్వే ట్రాక్ ధంసమైంది. ఇంటికన్నె వద్ద ట్రాక్ కింద నుంచి వరద నీరు పరుగులు తీయడంతో ట్రాక్ గాలిలో తేలియాడుతుంది. దీంతో సికింద్రాబాద్ -విజయవాడ మార్గంలో పలు రైలు ఎక్కడి కక్కడ నిలిచిపోయాయి. రైల్వే యంత్రాంగం ట్రాక్ మరమత్తు పనులను చేపట్టారు. తాళ్లపూసపల్లి వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడంతో కేసముద్రం రైల్వే స్టేషన్‌లో రైలు నిలిచిపోయాయి. కేసముద్రం రూరల్ సిఐ సరవ య్య, ఎస్సై మురళీధర్ ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తినడానికి ఆహారం తో పాటు వాటర్ బాటిల్స్ అందించగా మహబూబాబాద్‌లో టౌన్ సిఐ దేవేందర్ ప్రయాణికులకు ఆహార పదార్థాలు అందచేశారు.

**కాళేశ్వరం గోదావరి వద్ద ప్రమాద హెచ్చరికలు జారీ..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించడంతోటే ముంపు ప్రాంతాల పై అధికారులు దృష్టి సారించారు. ముఖ్యంగా గోదావరి పరివాహ గ్రామాలతో పాటు పలిమల మండలం మహముత్తారం మండలాలపై జిల్లా యంత్రాంగం ఫోకస్ పెట్టారు. కాళేశ్వరం సమీపంలోని గోదావరి వద్ద అధికారులు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. సమీపంలోని చిరు వ్యాపారులను అక్కడ నుండి వెళ్లిపోవాలని ఆదేశించారు. గోదావరి సమీపంలోకి ప్రజలు ఎవరు వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. భూపాలపల్లి సమీపం లోని మోరంచవాగు ఉగ్రరూపం దాల్చింది. భారీ వర్షాలతో భూపాల పల్లి ఓపెన్ కాస్ట్ గనులైన ఓసి2, ఓసి 3లో పూర్తిగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.

**అరెంజ్, ఎల్లో అలర్ట్‌లో...**

అరెంజ్ అలెర్ట్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ములుగు, వరంగల్ , హనుమకొండ, జనగామ జిల్లాల్లో ఉండగా ఎల్లో అలెర్ట్‌లో మహబూ బాబాద్ జిల్లా ఉందని అధికారులు తెలిపారు. ఇక దేవరుప్పల వాగు అవతల ఉన్న కడవెండి గ్రామానికి చెందిన ఇద్దరు గొర్రె కాపారాలను మండల రెవెన్యూ



అధికారులు కాపాడగా వారికి చెందిన సుమారు 80 గొర్రెలు వాగులో కొట్టుకపోయాయి.

**మహబూబాబాద్ జిల్లాలో కుంభవృష్టి..!**

మహబూబాబాద్ జిల్లాలో కుంభవృష్టి కొనసాగింది. జిల్లాలోని గంగారం మండలం మినహ అన్ని మండలాల్లో 150.మి.మీ.కు పైగా వర్షపాతం నమోదు కావడం గమనార్హం. కొత్తగూడ 162.4, గంగారంలో 68.2, బయ్యారం 180.0, గార్ల 174.4, డోర్నకల్ 262.4, కురవి 354.2, మహబూబాబాద్ 374.8, గూడూరు 254.0, కేసముద్రం 377.2, నెల్లికుదురు 469.6, నర్సింహులపేట 405.6,చిన్నగూడూరు 450.6, మరిపెడ 352.4, దంతాలపల్లి 354.2, తొర్రూరు 262.4, పెద్దవంగర 245.4మి.మీ.రికార్డు వర్షపాతం నమోదైంది. జిల్లాలో మొత్తం 4747.3 మి.మీ నమోదు కాగా జిల్లా సగటు వర్షపాతం 296.7గా నమోదైంది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు గూడూరు, నెల్లికుదురు, కురవి, మరిపెడ మండలకేంద్రాలు నీట మునిగాయి. మహబూబాబాద్ జిల్లాలోని మున్నేరు, పాలేరు, ఆకేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పెద్దవంగర మండలంలోని విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి.

**ములుగులో రికార్డు వర్షపాతం నమోదు..!**

ములుగు జిల్లాలో మొత్తం 1021.6మి.మీ.వర్షపాతం నమోదు కాగా జిల్లా సగ





టు వర్షపాతం 113.5గా నమోదైంది. తాడ్వాయి మండలంలో రికార్డు స్థాయిలో 260.8మి.మీ.వర్షం కురిసింది. ఏటూరునాగారం మండలంలో 235.4, గోవిందరావుపేట మండలంలో 151.8 వర్షం నమోదైంది. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం ఏజెన్సీలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఏటూరునాగారం-వరంగల్ జాతీయ రహదారి 163పై రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు మండలంలోని సర్వాపురం-జగ్గన్నగూడెం గ్రామాల మధ్యలో ఉన్న బొగ్గులవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఏటూరునాగారం మండలంలో పలుచోట్ల పిడుగులు పడటంతో ఇండ్లలోని రిఫ్రిజిరేటర్లు, టీవీలు, ఫ్యాన్లు కాలిపోయాయి. తాడ్వాయి మండలంలోని దొడ్ల, ఎలిశెట్టిపల్లి సమీపంలో జంపన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. మంగపేట మండలకేంద్రం -బోరునర్సాపురం గ్రామాల మధ్య గౌరారం వాగు ఉధ్రుతి కొనసాగుతోంది. గోవిందరావుపేట మండలంలోని లక్నవరం నిండుకుండలా మారి మత్తడి దుంకుతోంది. నూగూరు వెంకటాపురం మండలం మొర్రవా నిగూడెంలో ఓ ఇల్లు కూలిపోయింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని దేవరాంపల్లి, శంకరంపల్లి, బొప్పారం, దామెరకుంట తదితర గ్రామాల్లో పత్తి పంటలు నీట మునిగాయి.

**వరంగల్లో నీట మునిగిన కాలనీలు..!**

జీడబ్ల్యూఎంసీ పరిధిలోని వందలాది కాలనీలు ఎప్పటిలాగే నీట మునిగాయి. వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో, కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మార్వో ఇక్బాల్ తెలిపారు. వరంగల్ మండల పరిధిలోని ముంపు ప్రాంతాలైన ఎనుమాముల, బాలాజీనగర్, చాకలి ఐలమ్మనగర్, హంటర్రోడ్డు ప్రాంతంలోని సాయినగర్, ఎన్టీఆర్ నగర్ లోతట్టు ప్రాంత ప్రజలు ఖాళీ చేయించి పునరావస కేంద్రాలకు తరలిస్తున్నారు. వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ప్రజలు సహాయార్థం 70136 26828 నెంబర్కు కాల్ చేయవచ్చని తెలిపారు.

## ఎండిన చెట్టును తొలగించరూ




వరంగల్ లీగల్ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ వడ్డేపల్లి ప్రాంతంలోని రాఘవేంద్ర నగర్ రోడ్ నెంబర్ 16 ఏ వద్ద దారిలో ఎండిన చెట్టు ప్రమాదకరంగా మారింది. ప్రస్తుత వర్షాకాలంలో ఆ ఎండిన చెట్టు ఏనాడైనా అమాంతం కూలి పడిపోయే అవకాశం ఉండడంతో స్థానికులు అటు నుండి వెళ్లే వాహనదారులు భయంతో బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నారు. ప్రమాదం జరగక ముందే వెంటనే ఎండిన చెట్టును తొలగించాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి, సీ.ఎస్**

**వీ.సీ ద్వారా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో సమీక్ష**

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్01, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఆదివారం వారు డీ.జీ.పీ డాక్టర్ జితేందర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద ప్రభావిత పరిస్థితులను సమీక్షించారు. ఒక్కో జిల్లా వారీగా ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, చేపడుతున్న సహాయక చర్యల గురించి ఆరా తీశారు. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. అధికారులు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని, భారీ వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేంతవరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుంటే తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపిస్తామని పేర్కొన్నారు. అయితే, ఎన్డీఆర్ఎఫ్ బృందాల వచ్చే వరకు వేచి చూడకుండా, పోలీసులు, ఫైర్ సిబ్బంది సేవలను వినియోగిస్తూ ప్రాణనష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 ప్లాటూన్ల పోలీస్ బలగాలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. చేపల వేటకు, ఈత సరదా కోసం చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్దకు ఎవరూ వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ సిబ్బందిచే




నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేయాలన్నారు. ప్రస్తుత సమయంలో ఎవరు కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తించేలా చూడాలన్నారు. వర్ష ప్రభావిత జిల్లాలలో పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ వరద పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేకంగా భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని, ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, గ్రేటర్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి,ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### గీసుగొండ సీఐ జి.బాబు లాల్



గీసుగొండ సెప్టెంబర్1 మేజర్ న్యూస్ (సూర్య): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గీసుగొండ సిఐ జి. బాబు లాల్ సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొవాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండొద్దని,కొద్ది రోజులు తెలిసిన వారి ఇంట్లో నివాసం ఉండాలని, కరెంటు స్తంభాలు,విద్యుత్ పనిముట్ల దగ్గరకు పోవద్దని హెచ్చరించారు.ఎక్కడైనా చెట్లు , స్తంభాలు విరిగిపడిన కరెంటు వైర్లు తెగిపడిన వెంటనే విద్యుత్ అధికారులకు గ్రామ అధికారులకు, పోలీసులకు సమాచారం అందివ్వాలని తెలిపారు.అధిక వర్షాలకు చెరువుల నుండి వాగులు పొంగిపొర్లుతున్న వాటి పక్కన ఉన్న రోడ్లపైకి వెళ్ళరాదని ,రోడ్డుపై వాహనాలలో వెళ్లేటప్పుడు నెమ్మదిగా,జాగ్రత్తగా వెళ్లాలని అనవసరంగా ఇంటి నుండి బయటికి రావద్దని సూచించారు.వర్షం కురుస్తున్నప్పుడు చెట్లు,స్తంభాల కిందకి వెళ్ళొద్దని, పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉంటుందని,ప్రజలు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.

## ఇంటి గోడ కూలి కూలర్ ఇతర వస్తువులు ధ్వంసం



స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్(సూర్య): గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో ఆదివారం బొంకూరి విమల ఇంటి గోడ కూలి ఇంట్లోని కూలర్ ఇతర వస్తువులు ద్వంసం అయ్యాయి. ఇటు వర్షాలు కురవడంతో పాటు తన ఇంటి వెనుకాల గల పురాతన బావిలో నీరు నిండిపోయి ఇంట్లోకి రావడంతో గోడ నానడంతో కూలిపోవడం జరిగిందని విమల వాపోయింది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తనను ఆదుకోవాలని బాధితురాలు కోరారు.

## ఎమ్మెల్యే రేవూరి జన్మదినం సందర్భంగా శివాలయంలో పూజలు



గీసుగొండ సెప్టెంబర్ 1మెజర్ న్యూస (సూర్య) పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదినం సందర్భంగా గీసుగొండ మండల కేంద్రంలో శివాలయంలో ఆయన అభిమానులు,కాంగ్రెస్ కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో పరకాల నియోజక వర్గ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి,మండల నాయకులు దొనికెల రాములు, తాటికొండ నరేందర్,జావిద్,దౌడు బాబు,రాయగిరి రాజేందర్ ,బొడ కుంట్ల రాజు,వరిగల రాజు, మేకల మోహన్,వటుకుల ప్రశాంత్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



పరకాల రూరల్ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్: నడికూడ మండలం చర్లపల్లి,ముస్త్యాలపల్లి గ్రామాల్లో మృతిచెందిన శీలం నందిని,చాడ రాజిరెడ్డి,బొట్ల రాజయ్య కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు..ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మాజీ ప్రజాప్రతినిధులు చందా కుమారస్వామి, సాంబశివరెడ్డి జయపాల్ రెడ్డి మచ్చ రవీందర్.నాగిరెడ్డి.గణపతి రెడ్డి.బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నడికుడ మండల కేంద్రంలో ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన బుర్ర దేవేందర్ గౌడ్



పరకాల రూరల్ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్: నడికుడ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఆదివారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మలహాలు రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి 73వ జన్మదిన వేడుకలు నడికుడ మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డోర్నకల్ సిఐ రాజేష్



డోర్నకల్ సెప్టెంబర్ 01: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలు అధికంగా ఉండటం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘల బాధ్యులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన రక్షణ చర్యలు, నిత్యావసర సరుకుల పంపిణీ, ప్రభావిత ప్రాంతాల ప్రజలకు వసతి కల్పన భోజనం సదుపాయం కల్పించాలని డోర్నకల్ సిఐ రాజేష్ మీడియా ద్వార ప్రజలను కోరారు. డోర్నకల్ మండలంలోని వరద అంతరాయం కలిగే ప్రదేశాలు గుర్తించి సమాచారం అందించారు. 1)ములకలపల్లి – ఖమ్మం ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహించడం వల్ల రాకపోకలు బంద్ 2) గొల్లచర్ల – చింతల తండా దారిలో వరద నీరు ఉధృతం 3) కస్నతండా – పాతదుబ్బ తండా మధ్య వరద నీరు ఉధృతం. 4) కొత్త దుబ్బతండా – కంసల్ తండా గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వరద నీరు. 5) బూరుగుపాడు – వెన్నారం గ్రామాల మధ్య రాకపోకలు అంతర్యం.6) పెరుమండ్ల సంకిస– బొడ్రాయి తండా గ్రామాల మధ్య రాకపోగా అంతర్యం.7) చిలుకోడు గ్రామ శివారు రోడ్డుపై నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు.8) ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో జలదిగ్బంధంలో మునిగిపోయిన మోదుగడ్డ తండా గ్రామం.9) డోర్నకల్ – లింగాల వెళ్లే బుగ్గ వాగు ఉధృతం గా రావడంతో రాకపోకలు బంద్.10) అమ్మపాలెం – బంజారా రోడ్డుకు వరద అంతర్యం. పైన తెలిపిన రహదారులకు ప్రజలు ఎవరు వెళ్ళోదని దయచేసి అందరూ సహకరించాలని డోర్నకల్ సిఐ బి రాజేష్ నాయక్ విజ్ఞప్తి చేశారు. అత్యవసరం అయితే బయటికి ఎవరు రావద్దు. అత్యవసర సమయంలో డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి

## ఘనంగా ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు

### పేదలకు చీరలు పంపిణీ చేసిన పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



ఆత్మకూర్ సెప్టెంబర్ 01, (సూర్య న్యూస్): పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఆత్మకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో తొలుత ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు . అనంతరం గ్రామంలోని నిరుపేదలకు 100 చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఆర్థికంగా స్థిరపడిన వారు ఎవరైనా పార్టీలకతీతంగా తమ, కుటుంబ సభ్యుల పుట్టినరోజులను పురస్కరించుకొని పేద ప్రజలకు తోసిన విధంగా సహాయం చేయాలని రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మాజీ సర్పంచ్ బూర రాజేందర్, ఆత్మకూర్ మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మోరే నగేష్, ఉపాధ్యక్షులు గడ్డి కుమారస్వామి, యూత్ ప్రెసిడెంట్ మోరే బాలకృష్ణ, కుసుంబ రాముడు ,మిరియాల రవికుమార్, గురజాల అరవింద్ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 16వ డివిజన్‌లో ఘనంగా ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు



గీసుగొండ సెప్టెంబర్ 1 మెజర్ న్యూస్ (సూర్య) 16 వ డివిజన్ ధర్మారం లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రామపార్టీ అద్యక్షులు జన్ను రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జన్మదిన కేక్ ను కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి కొమురారెడ్డి,16వ డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్,మాజీ ఎంపీటీసీ మడిశెట్టి రాజయ్య, బొల్లం విద్యాసాగర్ ,గోదాసి చిన్న, గోదాసి వీరేశం, 16వ డివిజన్ గ్రామ పార్టీ గరీబ్ నగర్ అధ్యక్షులు దాసారాపు సారయ్య, జాన్ పాక అధ్యక్షులు జానీ పాషా,కీర్తినగర్ అధ్యక్షులు హుజుర్ పాషా,15వ డివిజన్ గ్రామ పార్టీ అధ్యక్షులు ల్యాదల్ల సంపత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఖల పూర్తి మత్తడితో

# ఉదృతంగా పొంగి పొర్లుతున్న ఏటి వాగు





**నీట మునిగిన పంట పొలాలు**

**ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకోలు**

**ఏటి వాగు బ్రిడ్జి మంజూరు చేయాలని**

**రైతులు ప్రయాణికులు కోరారు**

**నీటితో చెలగాటాలు ఆడకూడదు**

**మీ ప్రాణాలు విలువైనవి: ఎస్ఐ రఘుపతి**

ఖానాపూరం సెప్టెంబర్ 01,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలంలోని గత రెండు రోజులు గా కూసుస్తున్న వర్షానికి పాఖల పూర్తి మత్తడి పోయడంతో ఏటి వాగు ఉదృతంంగా పొంగి పొర్లుతున్నంది దింతో నర్సంపేట నుండి అశోక్ నగర్ మీదిగా కొత్తగూడ వెళ్ళడానికి రాకపోకలు బందు ఐనవి ఏటివాగు ఉదృతం పొంగి పొర్లుతుంది. అత్య అవసరమైతే తప్ప బయటికి ప్రయాణికులకు, ప్రజలు గాని రైతులకు గాని బయటకు రావద్దు అని తాత్కాలికంగా రాకపోకలు నిలిపి వేయడం జరిగింది. అని ఎస్ఐ రఘుపతి తెలిపారు. గత మూడు రోజులుగా ఎండతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుండి వరదనీరు. ఖానాపురం మండలం అశోక్ నగర్ శివారులోని పాఖాల సరస్సులోకి నీరు భారీగా చేరడంతో పాకాల సరస్సు మత్తడిపరవాళ్ళు ఎగిసిపడుతున్నాయి.

**-ప్రజలకు ఖానాపూర్ పోలీసుల చూచన**

అశోక్ నగర్ గ్రామ శివారులో ఉన్న లో ఏటి వాగు (కల్వర్టు) బ్రిడ్జి పైనుంచి





భారీగా వరద ప్రవాహం ప్రవహిస్తుండంతో దీంతో కొత్తగూడ నుండి నర్సంపేట అశోక్ నగర్ కు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది అటువైపు వెళ్ళకుండా ఖానాపురం మండలం ఎస్ఐ, సిహెచ్,రఘుపతి వారి ఆదేశాలు మేరకు పోలీస్ సిబ్బంది భారీ గేట్లు ఏర్పాటు చేసి గస్తీ కాస్తున్నారు గ్రామస్తులు వాహనదారులు గమనించగలరు. ఎవరికి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టారు. ఖానాపూర్ పోలీస్ ఎస్త్సు సిహెచ్ రఘుపతి వారి సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల ఎంపీడీఓ, భారతి, తాసిల్దార్ కిరణ్ కుమార్, ఆర్ఐ, ఏటి వాగు ని పరిశీలించి గ్రామ ప్రజలకు, ప్రయాణికులకు తగు సూచనలు ఇచ్చారు.



## ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుదాం

**సిజనల్ వ్యాధులను తరిమికొడదాం**

**గ్రామాలలో వ్యాధులు తగ్గేంతవరకు క్యాంపు లు నిర్వహిస్తాం**

**మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి**



పరకాల రూరల్ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్: నడి కూడ మండలం చౌటుపర్తి చర్లపల్లి గ్రామాలలో మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో రాయపర్తి పీహెచ్ సి వైద్య బృందంతో కలిసి మెడికల్ క్యాంప్ లు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పరకాల మండలం కామారెడ్డి పల్లె గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో డ్రైనేజీలు సరిగ్గా తీయగా పారిశుద్ధ్య పనుల లోపంతో పనులు నిర్వహించకపోయేసరికి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమలు ఎక్కువగా పెరిగి సంచరిస్తూ ప్రజలను కుట్టి అనారోగ్య పాలు చేస్తున్నాయని గ్రామాలలో ప్రజలు వారి ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను గడ్డి లేకుండా నీరు నిలువ లేకుండా శుభ్రపరచుకోవాలని తెలియజేశారు. సీజనల్ వ్యాధులను తరిమికొట్టవచ్చని ప్రతిరోజు గోరువెచ్చని నీరు తాగాలని తెలిపారు.గ్రామంలో విరివిగా పెరిగిన గడ్డి మొక్కలను వైద్య బృందం మరియు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుభ్రం చేయడం జరిగింది. అదేవిధంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బెలూన్స్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్య బృందం ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 01 ,మేజర్ న్యూస్: నేడు సోమవారం సెప్టెంబర్ 2వ తేదీన కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని భారీ వర్షాల నేపథ్యం లో రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని, కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## కట్కూరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు

**మల్లక్కపేట భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో**

**కేక్ కట్ చేసి విద్యార్థినిలకు పండ్లు పంపిణీ**

**పరకాల రూరల్ పరిధిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

పరకాల రూరల్ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్: ఆదివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి 73వ జన్మదినం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి.ఆధ్వర్యంలో మలకపేట భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే రేవూరి గోత్రనామాలతో అర్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మలక్పేట సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో కేక్ కట్ చేసి





విద్యార్థినిలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కట్కూరి మాట్లాడుతూ జనహృదయనేత జనం మెచ్చిన జననేత పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు రేవురి ప్రకాశ్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని కాంగ్రెస్ శ్రేణుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఇలాంటి వేడుకలు ఎన్నో ఎన్నెన్నో ఎమ్మెల్యే రేవూరి జరుపుకోవాలని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ స్వర్ణలత. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందుపట్ల రాజిరెడ్డి,నలుబాల కిష్టయ్య, పర్నెం మల్లారెడ్డి, పల్లబోయిన శ్రీనివాస్,అల్లం రఘు నారాయణ, దాసరి బిక్షపతి,పుట్ట రాజు,మామునూరు రాజు,నీరటి అశోక్,నాగుల అశోక్, కట్కూరి ఆదిరెడ్డి కోసరి రాజు మాచబోయిన రాజు ఎలమంచ కృష్ణారెడ్డి మాచబోయిన అజయ్ పోతరాజు కోటయ్య దాసరి నారాయణ. ఈర్ల శంకర్ రౌతు ప్రతాప్.బొజ్జం అనిల్.వివిధ గ్రామాల అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులో ప్రజలు స్వీయ రక్షణ పాటించాలి



మొదటి పేజీ తరువాయి..

వెళ్లాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి సీతక్క తెలిపారు. ఆదివారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., ఎస్పీ శభరిష్ లతో కలిసి గోవిందరావుపేట మండలంలోని గుండ్ల వాగు, జంపన్న వాగు వరద ప్రవాహాన్ని, తాడ్వాయి మండలంలోని మొండ్యాల తోగు , జలగలంచవాగు, మేడారం జంపన్న వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో 26 సెంటీమీటర్ల కు పైగా వర్షపాతం నమోదయిందని ముఖ్యంగా మేడారం తాడ్వాయి రహదారి పై గాలి వాన బీభత్సానికి సుమారు 200 చెట్లు ధ్వంసం అయ్యాయని మరికొన్ని చెట్లు రహదారికి అడ్డంగా పడిపోవడంతో రవాణాకు అంతరాయం ఏర్పడిందని వెంటనే జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆధ్వర్యంలో చెట్లను తొలగించి రవాణాను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. 2022 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదలను 2023 సంవత్సరంలో వచ్చిన జంపన్న వాగు వరదలను వాటి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం వరదల వల్ల ఎలాంటి నష్టం వాటిల్లకూడదనే ఉద్దేశంతోనే రెండు నెలల ముందే జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో ముందస్తుగా అధికారులతో సమావేశాలను ఏర్పాటు చేసి అధికారులను అప్రమత్తం చేశామని, ప్రతి మండలానికి ఫ్లడ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని దానిలో స్థానిక తహసిల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎంపీడీవో, ఇతర అధికారులతో ఐదుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ఐదుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ స్థానిక గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ వరద ప్రవాహాన్ని గుర్తించేందుకు స్థానికంగా ఒక అధికారిని వాగు, తొగుల మధ్య ఉంచమని ఇలాంటి ప్రమాదం వచ్చిన వెంటనే స్థానిక ప్రజలను కాపాడడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. ములుగు జిల్లాలో పరిస్థితి అదుపులోనే ఉందని ముందస్తు ప్రణాళికల ద్వారా జిల్లా యంత్రాంగం అలర్ట్ గా ఉందని అందరూ బాగుండాలని కోరుకుంటున్నామని ప్రజలందరూ స్వీయ రక్షణ పాటించాలని కూలిపోయే




ప్రమాదంలో ఉన్న గృహాల నుంచి ప్రజలు అధికారులకు సహకరిస్తూ ఖాళీ చేసి పునరావస కేంద్రాలకు తరలి వెళ్లాలని, వాగు ప్రవాహాలను తక్కువ అంచనా వేసి ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయకూడదని వాగుల వద్ద ఉండే అధికారులకు సహకరించాలని కోరారు.జిల్లాలో నార్లాపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పిడుగు పడడం ద్వారా కాలపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పశువుల కోసం వెళ్లి బురద గుంటలో చిక్కుకొని మృత్యువాత పడ్డారని



వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అన్ని జిల్లాలలోని పరిస్థితులను మానిటరింగ్ చేయడం జరుగుతుందని రెండు రోజుల క్రితం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారని, ప్రకృతి విపత్తు సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందిస్తూ స్థానిక యువత రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజల ప్రాణాలు కాపాడడంలో అండగా నిలవాలని కోరారు. ములుగు జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని కావున జిల్లాలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు వాగుల యొక్క వరద ఉధృతిని పరిశీలించి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలందరూ అత్యవసర పరిస్థితి ఉంటేనే మాత్రమే బయటికి రావాలి అని, అలాగే విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ తీగలకు దూరం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ అలెం అప్పయ్య , డి.ఎస్.పి రవీందర్, తాడ్వాయి తహసిల్దార్ రవిందర్, జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులలో జోరుగా కల్తీ మద్యం విక్రయాలు

కాటారం, సెప్టెంబర్ 01,మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వీధికో బెల్టు షాపు దర్శనమిస్తున్నాయి. దేశ భవిష్యత్తుకు బాటలు వేయవలసిన యువత భవిష్యత్తు మత్తులోకి వెళుతుంది. గతంలో పల్లెల్లోని ప్రతి గ్రామంలో ఒక బెల్ట్ షాప్ ఉండేది కానీ ప్రస్తుతం గ్రామాల్లో వీధుల్లో వీధికో బెల్ట్ షాపు ఏర్పాటు చేయడంతో యువకుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా తయారయింది దీని మూలంగా యువకులు జీవితం అంధకారంలోకి వెళ్తున్నాయి. ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాలలో మద్యం ప్రియులు అడిగిన మందును విక్రయించకుండా వాటిని బెల్టు షాపుల ద్వారా విక్రయించడంతో. పాటు క్వాటర్ కు రు. 30 నుండి రు.50 వరకు అధికంగా వసూలు చేస్తూ లక్షలు గడుస్తున్నారని ఆరోపణ వ్యక్తం అవుతున్నాయి. బెల్ట్ షాపులకు అందించే మద్యం లో కొందరు బెల్టు షాపుల నిర్వాహకులు మద్యాన్ని కల్తీ చేసి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై మద్యం ప్రియులు బెల్టు షాపుల నిర్వాహకులపై పలు సందర్భాల్లో గొడవలు పడిన దాఖలు అనేకం ఉన్నాయి . సిండికేటుగా మద్యాన్ని విక్రయించే ప్రతి గ్రామంలో 10 నుండి 20 బెల్టు షాపులు వరకు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బెల్టు షాపుల నిర్వాహకులపై సంబంధిత అధికారులు ఎలాంటి దాడులు నిర్వహించకుండా కాసుల కక్కుర్తికి వదిలేస్తున్నారని వాదనలు గట్టిగా వినిపిస్తున్నాయి. మండలంలోని పలు గ్రామాలలో చదువుకునే పాఠశాల సమీపంలో, దేవాలయాల ప్రక్కన, కిరాణా షాపులలో మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వాదనలు గట్టిగా వినిపిస్తున్నాయి. పాఠశాలల పక్కన నిర్వహించే బెల్టు షాపులలో తెల్లవారుజామున గ.5 నుండి రాత్రి గ 12 వరకు నిర్వహించడం వలన మద్యం ప్రియులు మద్యాన్ని సేవించిన సమయంలో షాపుల చుట్టుపక్కల ప్రాంత ప్రజలు, పాఠశాలలకు వచ్చే విద్యార్థుల భయాందోళనలకు గురవుతున్నారని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. మండలంలో రోజురోజుకు బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకస్తున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ నివారించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. 12 నుండి 15 సంవత్సరాల చిన్న పిల్లల కు మద్యాన్ని విక్రయిస్తున్నారు. చిన్ననాటి నుండి మధ్యాహ్నం చిన్నారులు బానిసలు అవుతున్నారు. విచ్చలవిడిగా బెల్ట్ షాపులలో మధ్యాన్ని విక్రయించడంతో కొందరు యువత బెల్ట్ షాపుల వైపు పరుగులు పెడుతూ పలు అక్రమణాలకు దారితీస్తున్నట్లు సమాచారం.అధిక ధరలకు మధ్య విక్రయించడం ద్వారా మద్యానికి బానిసలు అయిన కొంతమంది అప్పు చేసి మరి మద్యం తాగుతున్నారు. మానసికంగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారు. ఇకపోతే దీని



పర్యావసరంగా గ్రామీణ ప్రాంతాలలో క్రైమ్ రేటు పెరిగిపోవడానికి బెల్ట్ షాపులే ప్రధాన భూమిక పోషిస్తున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే గ్రామాలలో బెల్ట్ షాపులను తొలగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని గల్లి గల్లి కో బెల్ట్ షాపులు ఎక్కువ కనిపిస్తున్నాయి. బెల్ట్ షాపులను త్వరితగతిన నియంత్రించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధిత కుటుంబాలతో పాటు మహిళా సంఘాలు ముక్తకంఠంతో వేడుకుంటున్నాయి.



### గ్రామాల్లో బెల్ట్ షాపులను నియంత్రించాలి

గ్రామాలలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న బెల్ట్ షాపులను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాటారం బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిళ్ళ కిరణ్ అభిప్రాయపడుతున్నారు . బెల్ట్ షాపుల వల్ల యువత పెడదారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణాల వల్ల గ్రామాలలో నేరాల తీవ్రత అధికమవుతుందని మద్యం మత్తులో యువత ఎటువైపు వెళుతున్నారో వారికి అర్థం కావడం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి మద్యం దుకాణాలను నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడుతున్నారు.



## వరద ముప్పు నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి ,సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్: భారీ వర్షాలు కురుస్తున్నందున సంబంధిత శాఖల అధి కారులు, సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరద ముంపు ముప్పు నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. ఆదివారం వరంగల్ పోతన నగర్ సమీపంలోని భద్రకాళి చెరువు కట్ట వద్ద వరద ఉధృతి ఎక్కువ కావడంతో ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉన్న ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రమాదం చోటు చేసుకోకముందే చెరువు కట్ట వద్ద ఇసుక బస్తాలతో నివారణ చర్యలు చేపట్టాలని సాగునీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. వరద ముంపు ఉన్న ప్రాంతాలను, నిండిన చెరువులు, కుంటలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. మరిన్ని రోజులపాటు భారీ వర్షాలు ఉన్నందున వరద ముంపు ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జలమయమైన లోతట్టు ప్రాంతాలలో ప్రజలను సురక్షితంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. వరద పరిస్థితులపై ఎప్పటికప్పుడు తమకు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, సాగునీటిపారుదల శాఖ డిఈ హర్షవర్ధన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వానలు

## నేడు విద్యా సంస్థలకు సెలవు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్): భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు ఈ నెల 2వ తేదీన (సోమవారం) సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో..

## బస్టాండ్ కే,పరిమితమైన బస్సులు




ఏటూరునాగారం,సెప్టెంబర్ 01( మేజర్ న్యూస్ సూర్య ): ఇటీవల భారీ నేపథ్యంలో, మండల ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. పసర, తాడ్వాయి మధ్యలో గల జనగలంచ వాగు,ప్రధాన జాతీయ రహదారిపై, శనివారం కురిసిన భారీ వర్షాలకు,రోడ్డుపై పొంగి పొర్లడంతో, పోలీసులు అన్నీ నిలిపివేశారు.రహదారి పూర్తిగా, నిర్మాణం అయిన తర్వాత, రవాణా సౌకర్యాలు మెరుగుపరచడానికి, పోలీసు శాఖ అధికారులు,ఆర్ అండ్ బి అధికారులు, శాయా శక్తుల ప్రయత్నం చేస్తున్నారు.ఎటువైపు వెళ్లే మార్గం లేక బస్సులను బస్టాండ్ కే పరిమితం చేశారు,ప్రజలు ప్రయివేటు వాహనాలను ఆశ్రయించి,గమ్య స్థానాలకు చేరుకోక తప్పలే దు.. అంతేకాకుండా శనివారం, ఆదివారం వర్షాలకు,అడవుల్లో భారీ వర్షాలకు ప్రధాన, విద్యుత్ లైన్ సై,స్తంభాలపై చెట్లు,కూలి పడ టంతో ,ఆయా మండలాలకు, గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. విద్యుత్ సరఫరా లేక ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు.నీటి సర ఫరాకు కూడా,అంతరాయం ఏర్పడింది. వర్షాల నేపథ్యంలో ప్రజలకు ,ప్రజా ప్రతినిధులు, అధికారులు పలు సూచనలు ఇస్తూ,పనిలో నిమ గ్నమయ్యారు. అలాగే ఐటీడీఏ లో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశారు.

### మత్తడి దూకుతున్న చెరువులు

### కాట్రపల్లి గ్రామంలో కూలిన ఇల్లు ఒకరికి తీవ్ర గాయాలు

### మత్తడి పోయడంతో నిలిచిపోయిన ఆంబులెన్స్

### స్ట్రక్చర్ పై గాయపడిన వ్యక్తి ని మత్తడి దాటించి అంబులెన్స్ ఎక్కించిన గ్రామస్తులు

### పలు గ్రామాలకు రాకపోకలు బంద్

రాయపర్తి సెప్టెంబర్ 1(మేజర్ న్యూస్ సూర్య): గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని అన్ని గ్రామాలలో ఊర చెరువులు పెద్ద చెరువులు అన్ని మత్తడి దూకుతున్నాయి శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికిమండలంలోని కృష్ణాపురం మురిపిరాల కాట్రపల్లి బురహాన్ పల్లి కొండూరు కొలను పెళ్లి సన్నూరు గ్రామాలలో చెరువులు భయంకరమైన పరిస్థితుల్లో అలుగు పోయడంతో ఆ గ్రామాలకు రాకపోకలు







నిలిచిపోయాయి మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని వర్షానికి గోడలు నాని గుర్రపు సమ్మయ్య అనే వ్యక్తి రేకుల ఇల్లు కూలిపోయింది ఆ సమయంలో ఆ ఇంట్లో సమ్మయ్యతోపాటు ఇంటి పక్కనే ఉన్న యాకూబ్ అనే వ్యక్తి అందులోనే ఉండడంతో యాకోబుకు చేతికి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి యాకోబును హాస్పిటల్ తరలించేందుకు వచ్చిన అంబులెన్స్ గ్రామంలోని చింతలచెరువు మత్తడి పోయడంతో అంబులెన్స్ అక్కడి నిలిచిపోయింది దీనితో యాకోబును ఆటోల మత్తడి వరకు తీసుకువచ్చి స్ట్రక్చర్ పై గ్రామస్తులు మత్తడి దాటించి అంబులెన్స్ ఎక్కించారు మండలంలోని మొరిపిరాల క్రాస్ రోడ్ వద్ద వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై చెట్లు విరిగిపడడంతో గంటసేపు రాకపోకలు నిలిచిపోయాయి దీంతో పోలీసులు సహాయ చర్యలు చేపట్టి జెసిబి తో చెట్లను తొలగించారు గ్రామాల్లోని చెరువులన్నీ ఉధృతంగా మత్తడి పోస్తున్నందున గ్రామస్తులు ఎవరు బయటకు రాకూడదని సాధ్యమైనంతవరకు తమ యొక్క ఇళ్ల వద్దనే ఉండవలెనని రాయపర్తి ఎస్సై శ్రావణ్ కుమార్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఎక్కడైనా అత్యవసర సేవలు అవసరమైతే వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన మండల ప్రజలకు తెలియజేశారు

## రైళ్ల రాకపోకలకు అంతరాయం

### నెక్కొండలో నిలిచిన స్తంబల్పూర్ ఎక్స్ ప్రెస్

### అవస్థలు పడిన ప్రయాణికులు వాటర్ బాటిల్ బిస్కెట్లు పంపిణీ చేసిన స్థానికులు

నెక్కొండ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నెక్కొండ కేసముద్రం మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. భారీగా కురుస్తున్న వర్షం నేపథ్యంలో పలుచోట్ల రైల్వే ట్రాక్ దెబ్బతింది. నెక్కొండ కేసముద్రం మార్గంలో ఇంటికన్నె సమీపంలో రైల్వే ట్రాక్ పైనుంచి వరద నీరు ప్రవహించడంతో ట్రాక్ కొంతమేర దెబ్బతింది. రైల్వే యంత్రాంగం అప్రమత్తమ అది రాకపోకలు నిలిపివేసింది. కొన్ని రైళ్లను దారి మళ్లించింది. వరంగల్ నుండి విశాఖపట్నం వైపు వెళ్లే సంబల్పూర్ ఎక్స్ప్రెస్ ను మీ కొండ రైల్వే స్టేషన్ లో నిలిపివేశారు. చాలాసేపు రైలు నిలిపివేయడంతో రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అవస్థల పాలయ్యారు. కొందరు తమ సమస్యను నెక్కొండ రైల్వే స్టేషన్ లో వేచి చూస్తున్న ప్రయాణికులతో పంచుకోగా స్థానికులు సహాయక చర్యలకు ఉపక్రమించారు. నెక్కొండలోని గోదాముల



యజమాని చల్లా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కొంతమంది తన వద్ద పని చేసేసి ఇబ్బందిని పంపించి ప్రయాణికులకు వాటర్ బాటిల్లు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అల్పాహార ప్యాకెట్లను సిద్ధం చేసి పంపిణీ చేసేందుకు విద్యుత్తుల వుతుండగానే రైలు కదిలింది. దీంతో కొంతమందికే అందించగలిగారు. సంబల్పూర్ ఎక్స్ప్రెస్ ను కూడా తిరిగి వరంగల్ కు వెనక్కి పంపించారు. హైదరాబాద్ మీదుగా దారి మళ్ళీ ఇస్తున్నట్లు సమాచారం.

# కటాక్షపూర్ చెరువు ఉద్వృతంగా మత్తడి

### చెరువు వద్ద భద్రతా ఏర్పాట్లు

### ప్రయాణికులను జాగ్రత్త పరుస్తున్న ఆత్మకూరు సిఐ సంతోష్



ఆత్మకూర్ సెప్టెంబర్ 01, (సూర్య న్యూస్): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ చెరువు ఉదృతంగా మత్తడిపోస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం అధికారులు సీఐ సంతోష్ . తాహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి చెరువు మత్తడిని అనుక్షణం పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ప్రయాణికులను జాగ్రత్త



పరుస్తూ పలు సూచనలు చేస్తున్నారు. సీఐ సంతోష్ నేతృత్వంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు



చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాబోయే 48 గంటల పాటు బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన దృష్ట్యా రాష్ట్రంలో భారీ వర్షాలు కురువను ఉన్నాయని వాతావరణ అధికారులు హెచ్చరిస్తున్న సందర్భంగా ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావద్దని సూచించారు. అదేవిధంగా ముదిరాజులకు చేపల వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ ఇస్తున్న పలు హెచ్చరికలను పాటించాలని తెలిపారు. వర్షం ఇలానే కురిస్తే చెరువు ముత్తడి ఉధృతి పెరుగుతుందని దీంతో ములుగు-హనుమకొండ జాతీయ రహదారి చెరువు వద్ద పూర్తిగా నిలిపివేస్తామని వాహనదారులు ఈ విషయాన్ని గమనించాలని సిఐ సంతోష్ పేర్కొన్నారు.

# నెక్కొండ మండలంలో వర్ష బీభత్సం



### వరద నీటిలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు

### సురక్షితంగా బయటపడిన 45 మంది ప్రయాణికులు

### పోలీసు, రెవెన్యూ సహాయక చర్యలు



జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ ,ఎమ్మెల్యే దొంతి నెక్కొండలో మకాం వేసి సహాయక చర్యల పరిశీలన నెక్కొండ, సెప్టెంబర్ 01: వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం భారీ బీభత్సాన్ని మిగిల్చింది. రాష్ట్రంలోనే గడచిన 24 గంటల్లో అత్యధిక వర్షపాతం నమో దైన మండలంలో నెక్కొండ రెండో స్థానంలో నిలిచిపోగా ఇక్కడ వాగులు, వంకలు ఉప్పొంగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. శనివారం రాత్రి వాటీసి బస్సు నీటిలో చిక్కుకుపోయింది. బిక్కుబిక్కుమంటూ రాత్రంతా వరద నీటి మధ్యనే కాలం గడిపిన ప్రయాణికులు సోమవారం ఉదయం పోలీసులు రెవెన్యూ యంత్రాంగం చొరవతో సురక్షితంగా ప్రాణాలనుంచి బయటపడ్డారు. జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి నెక్కొండ మండలంలో పర్యటించే సంఘటన స్థలాన్ని సందర్శించి స్వయంగా సహాయక చర్యలు ముందుండి నడిపించారు.

#### ఆర్టీసీ బస్సు సురక్షితం..

వరంగల్ జిల్లా కేంద్రం నుండి మహబూబాబాద్ కు శనివారం రాత్రి మహబూబాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 45 మంది ప్రయాణికులతో నెక్కొండ మీదుగా బయలుదేరింది. భారీ వర్షం నేపథ్యంలోనే నెక్కొండ సమీపంలోని కల్వర్టులను దాటి వెళ్ళింది. మండలంలోని వెంకటాపురం తోపునపల్లి గ్రామాల మధ్య రెండు లో లెవెల్ కాజ్ వే లు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వరద నీటిలో ఆర్టీసీ బస్సు చిక్కుకుపోయింది.నెక్కొండ- మహబూబాబాద్ రహదారిలో వెంకటాపురం గ్రామం వద్ద రెండు లో లెవెల్ కాజ్ వేల మధ్య ఆర్టీసీ బస్సు ఆగిపోయింది. వేములవాడ నుంచి మహబూబాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు రాత్రి వెంకటాపురం వద్ద గ్రామం వద్ద చెరువు కింద ఉన్న పంట పొలాలకు నీరు వెళ్లే లో లెవెల్ కాజ్ వే దాటి ముందుకు వెళ్ళింది. సమీపంలో ఎదురుగా ఇదే చెరువు అలుగు నీరు ప్రవహిస్తున్న లో లెవెల్ కాజ్ వే లో వరద నీటి ఉధృతి పెరగడంతో బస్సు మధ్యలోనే ఆగిపోయింది. వెనక్కి తిరిగి వద్దామంటే అప్పటికే పంట పొలాలకు నీరు వెళ్లే కాలువపై గల లోలెవెల్ కాజ్ వే మీదుగా ప్రవాహం పెరిగింది. దీంతో ముందుకు వెళ్లలేక, వెనక్కి రాలేక రెండు కాజ్ వేల మధ్యలో రహదారి పైనే ఆర్టీసీ బస్సు ను డ్రైవర్ నిలిపివేశారు. ఈ రెండు కాజ్ వేల మధ్య రోడ్డు దాదాపు 200 మీటర్ల దూరం ఉంది. ఈ బస్సులో సుమారు 45 మంది ప్రయాణికులు అందరూ సురక్షితంగానే ఉన్నారు.తాము వరద నీటిలో చిక్కుకుపోయిన విషయాన్ని అధికారులకు సమాచారం ఇచ్చారు. ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తీసుకొచ్చేందుకు నెక్కొండ సీఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు రైల్వే శాఖ అధికారులతో మాట్లాడి రెండు భారీ లారీలను తెప్పించారు. సిమెంటు పట్టాల లోడ్ తో కూడి ఉండిన ఈ లారీలను కాజ్ వే దగ్గరకు తరలించి బస్సులోని ప్రయాణికులను లారీలోకి ఎక్కించారు. లారీని రివర్స్లో మొదటి కల్వర్టును దాటించారు. వరద నీటి విద్యుత్తు నుండి బయటకు వచ్చిన ప్రయాణికులు క్షేమంగా బయటపడినందుకు ఊపిరి పీల్చుకున్నారు. రాత్రంతా చీకటిలోనే కాలం గడిపే ఆహార ఆనీయాలు లేకపోవడంతో ప్రయాణికులు అలసిపోయారు. వీరిని వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు తరలించి గ్రామస్తుల సహకారంతో త్రాగునీరు,టీ, పిల్లలకు పాలు అందించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి రెవెన్యూ పోలీసు యంత్రాంగాలతో చర్చిస్తూ వెంకటాపురం గ్రామానికి చేరుకున్నారు. అక్కడ క్షేమంగా బయటపడిన ప్రయాణికులతో మాట్లాడారు. ప్రయాణికులను బయటకు తీసుకు వచ్చిన డ్రైవర్ ను అభినందించారు. మధ్యాహ్నాంకల్లా వారిని గమ్యస్థానాలకు చేరే ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రంగానే ఆదేశించారు. తహసిల్దార్ రాజకుమార్ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోరఝ నెక్కొండకు చేరుకున్నారు వరద నీటి ఉధృతితో నెక్కొండ పొలిమేరలోనే ఆగిపోయారు. సిఐ చంద్రమోహన్ ఎస్ఐ మహేందర్ లతో చర్చించారు. అక్కడ నుండి నెక్కొండ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నెక్కొండకు చేరుకొని జిల్లా కలెక్టర్, సిపి లతో మాట్లాడారు. నెక్కొండలో జిల్లా కలెక్టర్, సి పి, ఎమ్మెల్యే దొంతి సమీక్ష:తెలంగాణ రాష్ట్రంలోనే గడచిన 24 గంటలలో నెక్కొండ మండలం రెడ్డిలవాడలో అత్యధిక వర్షపాతం నమోదైన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమయింది. మండలంలోని రెడ్ల వాడలో 435.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది కోరుకునే ఉన్న ఇనుగుర్తిలో 438 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయి రికార్డు సృష్టించింది. కేవలం ఒకరోజు వ్యవధిలో భారీ వర్షపాతం నమోదవడంతో మండలంలోని వాగులు వంకలు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. నెక్కొండ- గూడూరు, నెక్కొండ- కేసముద్రం, నెక్కొండ -నర్సంపేట రహదారులలో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి నెక్కొండ నుండి మహబూబాబాద్ వెళ్లే రైల్వే ట్రాక్ సైతం కొన్నిచోట్ల దెబ్బతిని రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి కొన్ని రైళ్లను నెక్కొండ రైల్వే స్టేషన్లో కాసేపు నిలిపివేసి పంపించారు.స్థానిక పోలీస్ స్టేషన్ కి వెళ్లి వరద ఉధృతి, ప్రయాణికుల క్షేమ సమాచారం, ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోతట్టు ప్రాంతాలలో ఇళ్లలోకి వరద నీరు చేరుతున్నందున జిల్లా వ్యాప్తంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. సహాయక చర్యలలో టీపీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డి కూడా పాల్గొన్నారు.





# రాష్ట్రానికి నేటి నుండి భారీ వర్షాల సూచన

### అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### రాష్ట్ర మంత్రి పొంగులేటి

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య:రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ సూచన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండి ఏ విధమైన ప్రాణ నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలు, విపత్తుల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపద్యంలో చేపట్టిన సహాయక పునరావాస కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్.పీ లతో ఆదివారం రాష్ట్ర సచివాలయం నుండి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ డా. జితేందర్ లతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఏర్పడే ఉపద్రవాన్ని ముందస్తుగా ఎదుర్కొనేందుకు చేపట్టిన చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం కలుగ కుండా కాపాడగలిగామని పేర్కొన్నారు. గోదావరీ, కృష్ణా నదులతో పాటు పలు వాగుల ద్వారా వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేసి నీటిని వదలడం వల్ల పెద్దగా చెరువులు, కుంటలకు నష్టం వాటిల్లలేదని అన్నారు. అయినప్పటికీ, రాష్ట్రంలో అన్ని చెరువులు పూర్తి స్థాయిలో నిండి ఉన్నాయని, మరింత వరద వస్తే తెగే ప్రమాదమున్నందున, అప్రమత్తంగా ఉండి ముందు జాగ్రత చర్యలను తీసుకోవాలని సూచించారు. ప్రాధానంగా మెహబూబాబాద్, ములుగు, సూర్యాపేట, భద్రార్ధీ కొత్తగూడెం , ఖమ్మం జిల్లాలో వరదలు, వర్షాల ప్రభావం అధికంగా ఉండి నీటిలో చిక్కుకున్న పలువురు గ్రామీణులను సురక్షితంగా కాపాడ గలిగామని చెప్పారు. అయినప్పటికీ, ఏడెనిమిది మంది మరణించడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరిస్థితుల తీవ్రత దృష్ట్యా అన్ని స్థాయిల అధికారులు, సిబ్బందికి సెలవుల మంజూరు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో

## ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పలు సూచనలు

### వరద అవగాహన, భద్రతా సలహా



ఏటూరునాగారం, సెప్టెంబర్ 01( మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవించే అవకాశం ఉందని ఇటీవలి వాతావరణ సూచనల దృష్ట్యా, ఏటూరు నాగారం పోలీసులు రాబోయే 48 గంటల్లో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ముఖ్య సలహా పాయింట్లు అనవసర ప్రయాణాన్ని నివారించండి: నివాసితులు అనవసరమైన ప్రయాణాలను నివారించాలని సూచించారు, ముఖ్యంగా, వరదలకు గురయ్యే ప్రాంతాలలో. ఇంటి లోపల ఉండడం మీ భద్రతను నిర్ధారించడంలో,సహాయపడుతుంది మరియు అత్యవసర సేవలు మరింత సమర్థవంతంగాపనిచేయడానికి అనుమతిస్తుంది. సమాచారంతో ఉండండి: స్థానిక వార్తా ఛానెల్లు, అధికారిక, ప్రభుత్వ వెబ్సైట్లు , వాతావరణ యాప్ల వంటి విశ్వసనీయ మూలాల ద్వారా తాజా వాతావరణ నివేదికలు మరియు వరద హెచ్చరికలతో అప్డేట్గా ఉండండి.అత్యవసర సంసిద్ధత: మీకు ఆహారం, నీరు, మందులు మరియు ముఖ్యమైన పత్రాలు వంటి ముఖ్యమైన సామాగ్రి సురక్షితమైన మరియు అందుబాటులో ఉండే ప్రదేశంలో ఉన్నాయని నిర్ధారించుకోండి. సమీప ఎమర్జెన్సీ షెల్టర్లు, తరలింపు మార్గాలతో మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోండి. కమ్యూనిటీ విజిలెన్స్ మీ పొరుగువారి కోసం, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరియు ప్రత్యేక అవసరాలు ఉన్నవారి కోసం చూడండి. వరదనీటి లోతు మరియు వేగం మోసపూరితంగా, ప్రమాదకరంగా ఉండవచ్చు. ఏటూరునాగారం పోలీసులు స్థానిక అధికారులు , అత్యవసర సేవలతో కలిసి పరిస్థితిని పర్యవేక్షించడానికి మరియు సకాలంలో సహాయం అందించడానికి పని చేస్తున్నారు. మా శాఖ యొక్క భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడంలో మీ సహకారం మరియు అప్రమత్తత చాలా కీలకం.ఛత్తీస్గఢ్ నుంచి హైదరాబాద్ వైపు వచ్చేవారు భూపాలపల్లి మార్గం గుండా రావాలి.ఏదైనా అత్యవసర పరిస్థితుల కోసం, దయచేసి స్థానిక పోలీసు స్టేషన్ను సంప్రదించండి లేదా ఎమర్జెన్సీ హెల్ప్లైన్ నంబర్ 100కి డయల్ చేయండి. సురక్షితంగా , అప్రమత్తంగా ఉండండి.అని అన్నారు.

# గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, సెప్టెంబర్ 01, మేజర్ సూర్య న్యూస్: భారీ వర్షాలు కురుస్తుండడంతో గోదావరి నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్లకు, ఎస్పీలకు శ్రీధర్ బాబు ఆదేశించారు. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాలు వరద నీటి ప్రవాహాల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్ల, జిల్లా అధికారులు పోలీసు అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని. లోతట్టు ప్రాంత ప్రజలను గుర్తించి వారిని సురక్షిత ప్రదేశాలకు అధికారులు వెంటనే తరలించాలని, ప్రజలకు ఇలాంటి ముప్పు రాకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలతో మంచి సౌకర్యాలు కల్పించాలని కోరారు. చెరువులు, కాలువలు, కుంటల వద్ద ఏలాంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం ఉన్నచోట రాకపోకలపై దృష్టి సాధించాలని, గోదావరినది పరివాహక ప్రాంతాల్లో, కాలువలు చెరువుల వద్ద కు పశువులను, మేకలను మేపడానికి, చేపలు వేటకు వెళ్ళవద్దని కోరారు.ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ప్రజలు పోలీసు శాఖ సూచనలు, సలహాలు పాటిస్తూ సహకరించాలని కోరారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 01 ,మేజర్ న్యూస్: భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్ లు ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లు, మునిసిపల్ కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్య,







రెవెన్యూ శాఖల యంత్రాంగం మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సహాయక శిబిరాలకు తరలించాలన్నారు. రిజర్వాయర్ల గేట్లు ఎత్తుతున్న క్రమంలో ప్రాజెక్టుల దిగువ ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సిపి అంబర్ కిషోర్ ఝా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యా సంస్థలకు సెలవు

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్: భారీ వర్షాలు కు రుస్తున్న కారణంగా జిల్లాలోని అన్ని విద్యా సం స్థలకు సోమ వారం(నేడు) సెలవు దినంగా రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ప్రకటిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సోమవారం సెలవు దినంగా



ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీన రెండవ శనివా రం సెలవు దినము కాగా ఆ రోజున అన్ని విద్యాసంస్థలు పని దినంగా పనిచేస్తాయని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# ప్రతి పనిలో ఆర్యవైశ్యులు ముందుంటారు ఇదే నిదర్శనం

**శభాష్.... మరిచిపోలేని సేవలందించిన మానుకోట స్వచ్ఛంద సంస్థలు**

**రైలు ప్రయాణికులకు చేయూతనిచ్చిన ఆర్యవైశ్యులు**

**దాదాపు 3,000 మందికి అల్పాహారం అందించిన ఆర్యవైశ్య సభ్యులకు ప్రత్యేకత కృతజ్ఞతలు**

**ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్**

**మేమున్నామంటూ విషయం తెలియగానే కథం తొక్కిన ఆర్యవైశ్యులు**

**ఆహార పొట్లాలు అందించి చేయూతనందించిన ఆర్యవైశ్యులను అభినందించిన రైలు ప్రయాణికులు**

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్(సూర్య): శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు నిర్విరామంగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో మానుకోట జిల్లా కేంద్రంలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో వీటి తాకిడికి మండలం లోని అయోధ్య గ్రామ మరియు చుట్టుపక్క తండాలోని కుంటలు తెగిపోవడంతో కేసముద్రం తాళ్లపూస పెళ్లి మధ్యల రైల్వే ట్రాక్ పూర్తిగా దెబ్బతినగా విషయం తెలిసిన రైల్వే అధికారులు హుటాహుటిన ఎక్కడి రైళ్లను అక్కడే నిలిపివేయగా మానుకోట జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో రెండు రైళ్లు నిలిపివేశారు దీనితో గంటల తరబడి ఉండగా మొదట రైళ్లు రాత్రి రెండు గంటల నుండి ఉన్నట్లు రైల్లో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నట్లు వేరే వ్యక్తుల ద్వారా మానుకోట అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణపరపు అంజయ్యకు తెలపగా వెంటనే జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి సేవా ట్రస్ట్ ఫౌండర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లుకు





సమాచారం అందించి సరైన ఏర్పాట్లు చేయండని కొంత ఖర్చు నేను భరిస్తానని అనగా వెంటనే గరెపల్లి వెంకటేశ్వర్లు సోషల్ మీడియా ద్వారా వివిధ ఆర్యవైశ్య గ్రూపులకు మరియు అనేక రకాల స్వచ్ఛంద సంస్థల నిర్వాహకుల వాట్సప్ గ్రూపులకు విషయం తెలియపరచి మొత్తం 2000 నుండి 3000 మంది మానుకోట రైల్వే స్టేషన్లో చిక్కుకున్నారని వారందరికీ కావాల్సిన ఏర్పాట్లు చేద్దామని అందరికీ తెలపగానే వెంటనే భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రోడ్లు మొత్తం జలమయమైనప్పటికీ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మా బాధ్యత అంటూ మూకుమ్మడిగా ఆర్యవైశ్యులు చేరుకొని స్థానిక వాసవి దేవాలయంలో మొత్తం రెండు క్వింటాల ఉప్మా మరియు కిచిడి, పులిహోర లాంటివి చెమటోర్చి వండించి రైలు ప్రయాణికులు కావలసిన వాటర్ మరియు టీ బిస్కెట్లు పండ్లు ఆహార పట్నాలు అన్ని వెంటనే రైల్వే స్టేషన్ కు చేరుకొని పెద్ద మొత్తంలో వివిధ రకాల స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు రైల్వే స్టేషన్ కు చేరుకొని మేమున్నామంటూ వారందరికీ ఆహార పదార్థాలు అందించారు కార్యక్రమాన్ని



ఉద్దేశించి గర్రెపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకృతి విలయతాండవంతో మానుకోట చిన్న భిన్నమైందని ఇలా కావద్దు అంటే ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని నివారించేందుకు నడుం బిగించాలని ప్రతి ఒక్కరు విధిగా చెట్లు నాటాలని అలాగే ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా ట్రస్టు సభ్యులు,ఆర్యవైశ్య సంఘం భాద్యులు, వాసవి క్లబ్ సభ్యులు, వాసవి కపుల్స్ క్లబ్ సభ్యులు, అష్టలక్ష్మి దేవాలయ సభ్యులు, కిరాణా వర్తక సంఘం బాధ్యులు, శ్రీరామ దండు మరియు సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ బాధ్యులు,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ భాద్యులు, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ మరియు పోలీసులు వివిధ రకాల స్వచ్ఛత సంస్థల బాధ్యులు వైద్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది మరియు అన్ని పార్టీల కార్యకర్తలు అక్కడికి చేరుకొని రైలు ప్రయాణికులకు కావాల్సిన అన్ని రకాల సేవలు అందించారు ఈ విధంగా విషయం తెలియగానే వివిధ కాల స్వచ్ఛంద సంస్థల బాధ్యులు మా అందరికీ ఆహారపత్రాలు అందించి మా ఆకలి తీర్చిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ రైలు ప్రయాణికులు పునీతులయ్యారు మానుకోట స్వచ్ఛంద సంస్థల మేలు మరువలేమని ఆపదలో ఆదుకోవడం మానవుని లక్షణమని దీన్ని వారు నిరూపించుకున్నారని వారందరికీ భగవంతుని ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని వారు దేవుని ప్రార్థించారు



# అధైర్య పడవద్దు అండగా ఉంటాం

## కాంగ్రెస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలి

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ : అధైర్య పడవద్దు అండగా ఉంటామని కాంగ్రెస్ శ్రేణులు సహాయక చర్యలో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పిలుపు నిచ్చారు. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ నగర్, ఎంఎన్ నగర్, ఎన్టీఆర్ నగర్, అండర్ బ్రిడ్జ్, తెలంగాణ కాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. రోడ్ల పై వరద నీటిని సిబ్బంది క్లియర్ చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్దరణ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రాంగానికి సంపూర్ణంగా సహకరించాలని కోరారు. అనంతరం కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు , కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు ప్రజలకు



అందుబాటులో ఉండి సహాయక చర్యల్లో పాలు పంచుకోవాలని కొండా మురళీధర్ రావు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి అధికారులు , కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

పరకాల ,సెప్టెంబర్01, మేజర్ న్యూస్: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో, పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తీసుకొచ్చిన కేక్లను ఎమ్మెల్యే చే కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆనేక చోట్ల దేవాలయాల్లో, మసీదులో, చర్చిలలో ప్రార్థనలు చేశారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు, ప్రభుత్వాసుపత్రిలలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పరగల పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవస్థానం, రామాలయం లలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలుపరకాల పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలోనూ, రామాలయంలోను ఆదివారం తన జన్మదినం సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల మంత్రోచ్చారణలచే దేవతలకు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వచ్చిన భక్తులకు స్వయంగా వడ్డించి అన్నదానం చేశారు. వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు





## పోచమ్మ తల్లి మొక్కులు చెల్లించిన దాస్యం

### బోనమెత్తిన దాస్యం కుటుంబ సభ్యులు

హనుమకొండ, సెప్టెంబర్ 01 ,మేజర్ న్యూస్: వడ్డేపల్లి పోచమ్మ తల్లికి మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సమేతంగా ఆదివారం బోనం సమర్పించారు. గ్రామ దేవతల చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని అనాది నుంచి వచ్చిన ఆనవాయితీ ప్రకారం శ్రావణ మాసం చివరి ఆదివారం రోజున బోనాన్ని సమర్పించారు.

# వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా దుబ్బ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక

పర్వతగిరి( సెప్టెంబర్ 1) సూర్య న్యూస్: వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా దుబ్బ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఇరుకుల్లా రామకృష్ణ ఎన్నికల పర్యవేక్షకులు గంప శ్రీనివాస్ తెలి పారు. ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ ఎన్నికల కన్వీనర్ వంగేటి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని కీర్తి నగర్ ఆర్యవైశ్య వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఎన్నికలను నిర్వహించారు. ఇందులో ఆర్యవైశ్య మిత్ర బృందం అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ నామినేషన్ వేసి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర బాధ్యులు వంగేటి అశోక్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా పేద వైశ్యుల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దుబ్బ శ్రీనివాసులు ఎన్నుకోవడం హర్షనీయం అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆర్యవైశ్యులకు ఉత్తమ సేవలు అందించిన డాక్టర్స్ కి సన్మానాలు ఆడపడుచులకు ముగ్గులు పోటీలు గోరింటాకు సంబరాలు పేదలకు అన్నదాన కార్యక్రమం దుప్పట్లు పంపిణీ ఈ విధంగా అనేక కార్యక్రమాల్లో జిల్లాలో చురుకుగా సేవా కార్యక్రమాలలో నిర్వహిస్తూ అను ప్రశంసలు పొందిన దుబ్బ శ్రీనివాస్ ఎన్నిక కావడం ఆనందంగా ఉందని అన్నారు.అయినవోలు ఆర్యవైశ్య మండల అధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడుతూ దుబ్బ శ్రీనివాస్ వరంగల్ జిల్లాలో ఆర్యవైశ్యులందరికీ అనేక సేవలను అందజేస్తూ జిల్లా నలుమూలలలో ఉన్న ఆర్యవైశ్యులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఆదుకోవడంలో ముందుంటారని కొనియాడారు. ఆర్యవైశ్య సంఘం నర్సంపేట కోశాధికారి జి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యులు నిత్యం వ్యాపారాలలో బిజీగా ఉంటున్నారు చాలా కొద్ది మంది మాత్రమే సేవ కోసం ముందుంటారు వారిలో దుబ్బ శ్రీనివాస్ ఒకరు అని అన్నారు. చివరగా నూతనంగా ఎన్నికైన దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూఎన్నికకు సహకరించిన మా ఆర్యవైశ్య బాంధవులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి నాగేంద్రబాబు గార్లపాటి శ్రీనివాస్ గీసుకొండ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఇమ్మడి శ్యామ్ మిత్తింటి సురేందర్ బొల్లం మధు భద్రయ్య సోమేశ్వర్ బాబురావు పోశెట్టి రాజేందర్ శ్రీనివాస్ ఎర్రం ప్రకాష్ పుల్లూరి రఘు పుల్లూరి పరమేష్ పాల మురళి కిషన్ బద్రి గణేష్ శ్రీనివాస్ కళావతి ధనలక్ష్మి స్వరూప వనజ వరలక్ష్మి శ్రీదేవి సుప్రియ ఇమ్మడి సుజాత స్వరూప తదితరులు పాల్గొన్నారు





# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### అవసరమైతేనే బయటకు రావాలీ



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్); జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసరం వైద్య సహాయల కోసం మాత్రమే బయటికి వెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.అత్యవసర పరిస్థితిలో సంప్రదించాలిసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9052308621గ్రామ, మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో వాతావరణ శాఖ ఆది, సోమవారాలలో భారీ వర్షాల దృశ్యా రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని లో లెవల్ వంతెనలు, కాజ్ వేలు, వరద ప్రవాహం ఏర్పడే ప్రాంతాల మీదుగా రాకపోకలను జరపరాదని, కుండపోత వర్షాలతో వాగులు, వంకలు పొంగిపోర్లే అవకాశం ఉన్నందున మత్స్యకారులు చేపల వేటను చేయరాదని ఆయన కోరారు. జిల్లాలోని చెరువులు, కుంటలలో చేరుతున్న వరద ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించడంతో పాటు పట్టణ ప్రాంతాలలో డ్రైనేజీలు, మ్యాన్ హోల్స్ కూరుకుపోయి వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాన్నారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉధృతంగా రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీటిని కలవర్టుల వద్ద గాని రోడ్లపై గాని దాట రాదన్నారు.వరద తాకిడి ఉన్న ప్రాంతాలలో గ్రామ ప్రజలు వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా అధికారులకు సహకరిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు.శిధిల భవనాలలో కూలిన ఇళ్లల్లో, వర్షాలకు తడిసిన మట్టి గోడ ఇండ్లలో ప్రజలు నివాసం ఉండరాదని తెలియజేశారు.ఇతర జిల్లాల్లో చేపలను పట్టేందుకు వెళ్ళినప్పుడు ప్రాణపాయం జరిగిన నేపథ్యంలో మన జిల్లాలో మత్స్యకారులు, ప్రజలుఅప్రమత్తంగాఉండాలని చేపలు పట్టేందుకు చెరువులు, వాగులు వంకల వద్దకు వెళ్ళరాదన్నారుతడిసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ , పోల్స్ వద్దకు ప్రజలు వెళ్లరాదని, వాటికి దూరంగా ఉండాలన్నారు.అత్య వసరమైన పనులు ఉంటేనే తప్ప బయటకి రావాలని లేనిచో ఇంటిపట్టునే ఉండాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9052308621 కు కాల్ చేసి ప్రజలు తమ సమస్యలనుతెలియజేయాలన్నారు గ్రామ, మండల స్థాయి అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు





## కాళేశ్వరం గోదావరి వద్ద ప్రమాద హెచ్చరికలు జారి




### భూపాలపల్లి ఓపెన్ కాస్ట్ గనుల్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

### తప్పని పరిస్థితుల్లోనే బయటకు రావాలని అధికారుల ఆదేశాలు

### జిల్లా వ్యాప్తంగా హై అలర్ట్

### పరిస్థితిని సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించడంతో ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా గోదావరి పరివాహ గ్రామాలతో పాటు పలిమల మండలం మహాముత్తారం మండలాలపై జిల్లా యంత్రాంగం ఫోకస్ పెట్టారు. గత రెండు రోజులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భారీ వర్షాల పరిస్థితుల దృశ్య అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.భారీ వర్షాలతో భూపాలపల్లి ఓపెన్ కాస్ట్ గనులైన ఓసి ,2 ఓసి 3లో పూర్తిగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి పని స్థలాల్లో భారీగా నీరు నిలిచిపోవడంతో యాజమాన్యం ఉత్పత్తిని నిలిపివేసింది. అదేవిధంగా కాళేశ్వరం సమీపంలోని గోదావరి వద్ద



అధికారులు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు సమీపంలోని చిరు వ్యాపారులను అక్కడి నుండి వెళ్లిపోవాలని ఆదేశించారు గోదావరి సమీపంలోకి ప్రజలు ఎవరు వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా భూపాలపల్లి సమీపంలోని మోరంచవాగు ఉగ్రరూపం దాల్చింది . రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రజలెవరు తప్పని పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు

### విద్యాసంస్థలకు సెలవు పాటించాలి

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్); నేటి ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజ్వాన్ భాషా షేక్ తెలిపారు. విద్యా సంస్థలకు సైతం ప్రభుత్వం సెలవు ఈ పద్యంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో సెలవు ప్రకటించాలని ఆయన కోరారు.భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటలు, వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలగద్దు అనే ఉద్దేశంతో రేపు అనగా సెప్టెంబర్ 2 వ తేదీన సోమవారం జరగబోయే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు అలాగే జిల్లాలోని అన్నివిద్యా సంస్థలకు రేపు 2వ తేదీన (సోమవారం) సెలవును జిల్లా కలెక్టర్ ప్రకటించారు రేపు సెలవు ఇస్తున్నందున ఈ నెల 14 వ తేదీన రెండవ శనివారంసందర్భంగాఉన్నసెలవు విద్యాసంస్థలకు వర్తించదని ఆరోజున విద్యాసంస్థలు పనిదినంగా పాటించాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు